# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే




రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**మునగాల, జూన్ 16 (ఆంధ్రప్రభ):** దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్ర రైతాంగం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బస్తాకు 500 బోనస్ స్, లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజుగా చేసేందుక ు కృషి చేస్తుందని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు, సోమవారం మండల పరిధిలోని ఆకు పాముల గ్రామంలో రైతు వేదిక నందు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1031 రైతు వేదికల అనుసంధానంగా నిర్వహి స్తున్న వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని, వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, అనంతరం రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర రైతాంగాన్ని అన్ని రకాలుగా ఆర్థికంగా ఆదుకునేందుకు తమ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ వారికి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది అన్నారు, గత ప్రభుత్వం కన్నా రాష్ట్ర రైతాంగానికి అన్ని రకాలుగా మేలు చేకూర్చే సరికొత్త సంక్షేమ కార్యక్రమాల అమలుతో రాష్ట్ర రైతాంగం వ్యవసాయం సాగు పండుగల మారిందని ఆమె తెలిపారు, రైతు లేనిదే రాజ్యం లేదని రైతుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం ఎన్ని కోట్లు ఖర్చుపెట్టినా అది రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో ద్రోహం చేస్తుందని కావున తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు, అదేవిధంగా మండల కేంద్రంలోని స్థానిక మునగాల రైతు వేదిక క్లస్టర్ నందు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ప్రారంభించారు, ఆయన స్థానిక రైతులతో కలిసి రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం మాట్లాడుతూ, రైతులు శా.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వ్యవసాయ పంటల సాగు చేస్తూ అధిక లాభాలు గడించాలన్నారు,ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో శిరీష, తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్,ఏడిఏ ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి బి రాజు, ఎంపీఓ నరేష్, ఆర్ఐ రామారావు, ఏఈఓలు రేష్మ, రమ్య తేజ, భవాని మరియు రైతులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల అమ్మకం, కొనుగోలు తీవ్ర నేరం

- 1,900 గ్రాముల గంజాయి పట్టివేత
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

**కోదాడ, జూన్ 16 (ఆంధ్ర ప్రభ):** గంజాయి అమ్మకము, కొనుగోలు, పెంచడం తీవ్ర నేరమని అందుకు కఠిన శిక్షలు ఉంటాయని, కోదాడ డి.ఎస్.పి యం. శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం అనంతగిరి మండలం అనంతగిరి గ్రామ శివారులో చాకలి గట్టు వద్ద కనగాల సతీష్ తండ్రి హనుమంతరావు, షేక్ సైదా బాబు తండ్రి సైదా, బడేటి వెంకటేష్ తండ్రి కృష్ణ, చెవుల శ్రీకాంత్ తండ్రి హనుమంతరావు లు అనంతగిరి గ్రామ శివారులో గల చాకలి గట్టు వద్ద గంజాయి తీసుకుంటుండగా సమాచారం అందుకున్న సిఐ రజిత రెడ్డి ఆధ్వర్యంలో అనంతగిరి ఎస్సై సిబ్బందితో నేరస్తుల వద్ద నుండి 1.900 గ్రాముల గంజాయిని, మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు మిర్యాలగూడ పట్టణానికి చెందిన గంజాయి పాత నేరస్తుడైన భాను ప్రకాష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. భాను ప్రకాష్ అమ్మమ్మ స్వస్థలం అనంతగిరి మండలం అమీనాబాద్ కావడంతో నేరస్తులకు అతనితో పరిచయం ఏర్పడి గంజాయి విక్రయించడం, వినియోగించడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక నిఘ ఉన్నందున ప్రత్యేక తనిఖీల్లో గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను నిత్యం గమనించాలని, ముఖ్యంగా రాత్రి వేళలో బయటకు వెళితే ప్రత్యేకించి వారిని ప్రశ్నించాలని కోరారు. వారి స్నేహితులు వారి అలవాట్లను ప్రతిరోజు గమనించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాటుపడినట్లైతే చట్టరీత్య కఠినమైన చర్యలు ఉంటాయని తద్వారా యువత తమ భవిష్యత్తును కోల్పోకూడదని కోరారు. స్పెషల్ టాస్క్ లో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, ఆనంద్ గిరి ఎస్సై నవీన్ కుమార్, సిబ్బంది నరసింహ, శ్రీను, సతీష్, నిరంజన్‌లను డిఎస్పి అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

# బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదకరం : మల్లు



సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జున

**మోతె, జూన్ 16 (ఆంధ్రప్రభ) :** ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపి విధానాలు దేశానికి ప్రమాదకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున విమర్శిం చారు. సోమవారం మోతె మండల పరిధిలోని విభలాపురం గ్రామంలో సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను దేశంలో బిజెపి ప్రభుత్వం కాల రాస్తు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. దేశంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఓట్ల కోసం మోడీ ప్రభుత్వం కులాల మధ్య, మతాల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తుందని అన్నారు. 2026 మార్చి వరకు దేశంలో నక్సలిజంన్ని నిర్మూలిస్తామని పదే పదే ప్రకటనలుచేస్తు నరమేధం సృష్టిస్తూ మావోయిస్టులను కాల్చి చంపి వేస్తున్నారని అన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టు పార్టీ చెబుతున్న కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో చర్చలు జరపకుండా ఏకపక్షంగా కాల్పులకు తెగబడుతుందన్నారు. పాకిస్తాన్ తో మాత్రం తో చర్చలు జరుపుతామని ప్రకటించిన మోడీ ఈ దేశ పౌరులైన మావోయిస్టులతో ఎందుకు చర్చలకు సిద్ధం కావట్లేదని ప్రశ్నించారు. శిక్షణ తరగతులలో నాయ కులు యాదగిరిరావు, సైదులు, రవి, గోపాల్ రెడ్డి, మల్లయ్య, సత్యనారాయణ, శ్రీను, పోతయ్య, లింగయ్య, మల్లయ్య, శ్రీను, స్వరాజ్యం, మధు, మణెమ్మ, వెంకన్న, గోపి, లింగయ్య, ఉపేందర్, బయ్యన్న, రాములు, మాల్సూర్ లు పాల్గొన్నారు.

## నాగరాజుకు సన్మానం

**చిలుకూరు :** మండ లం లోని ఆచార్యులగూడెం గ్రామానికి చెందిన మొలుగూరి నాగరాజు గౌరవ డాక్టరేట్ పట్టా పొందారు. ఇందుకు గాను సోమవారం రజకసంఘం ఆధ్వర్యంలో ఆయన గ్రామంలో ఘనంగా సన్మాంచారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలు నిర్వహింస్తున్న నాగరాజు యువతకు స్ఫూర్తిదాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట సీఐ మొగిలిచర్ల రవి, దుస్సా ఎత్యనారాయణ, చింతారెడ్డి లక్ష్మారెడ్డి, కొనకంచి వీరయ్య, రజకసంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న సభ్యులు

## కేసీ గుప్తకు నివాళ్లు

**కోదాడ అర్బన్, జూన్ 16 (ఆంధ్ర ప్రభ) :** స్వాతంత్ర సమరయోధుడు కె సి గుప్తా. ఇరుకుళ్ళ రామకృష్ణ,సోమవారం నాడు వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో కోదాడ లోని కె సి గుప్తా విగ్రహానికి వాసవి క్లబ్ ల ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ల రామకృష్ణ ,వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు లు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ల వ్యవస్థాపకుడు మరియు స్వాతంత్ర సమరయోధుడు కె సి గుప్తా అని ఆ మహనీయుని ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రెటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐ ఈ సీ వంగవీటి వెంకట గురుమూర్తి,ఆర్ సి బెలిదే భరత్ కుమార్, ఐపీసి లు జగిని ప్రసాద్, చల్లా విజయ శేఖర్, వంగవీటి లోకేష్, డి ఐ చల్లా లక్ష్మీనరసయ్య, డిపిఓ ఇమ్మడి సతీష్ బాబు,జడ్ సి వంగవీటి నాగరాజు,ఆర్ యస్ బోనాల సైదారావు,ఉపాధ్యక్షులు చిత్తలూరి బాస్కర్, గుడుగుంట్ల సాయి,ఆర్య వైశ్య నాయకులు రాయపూడి వెంకటనారాయణ, చల్లా అశోక్,పలువురు వాసవి యూత్ క్లబ్ అధికారులు, వాసవి సీనియర్ సిటిజన్ అధికారులు,పలువురు వాసవి సభ్యులు పాల్గొన్నారు.



నివాళులర్పించిన నాయకులు

## రైతువేదికకు వాటర్ ఫిల్టర్ బహుకరణ



వాతర్ ఫిల్టర్ బహుకరిస్తున్న సభ్యులు

**మునగాల :** మండల పరిధిలోని ఆకుపాముల రైతు వేదికకు రైతుల సౌకర్యార్థం వాటర్ కూలర్ ను గ్రామానికి చెందిన కేసాగాని వీరబాబు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సోమవారం ఆకు పాముల రైతు వేదిక నందు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమం అనంతరం కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, ఏడిఏ ఎల్లయ్యల సమక్షంలో బహుకరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ రైతుల దాహార్తి ని తీర్చడానికి వాటర్ కూలర్ బహుకరిం చడంఅభినందనీయమన్నారు.కేసగాని వీరబాబు ఈ ప్రాంత రైతుగా వుంటూ హార్ట్ ఎటాక్ తోచనిపోవడంబాధాకరమని,అతని కుటుంబానికి రైతు భీమా సకాలంలో అందించడంలో కృషి చేసిన వ్యవసాయ అధికారులను అభినందించారు.రైతులు వ్యవసాయ సలహాలు,సూచనలు తీసుకొని సేంద్రియ పద్ధతుల్లో మంచి లాభాలు గడించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శిరీష, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, మండల వ్యవసాయ అధికారి డి. రాజు, ఏఈఓ రేష్మ,ఆకుపాముల రైతులు కేసగాని వెంకటేశ్వర్లు,రమేష్ రాజు,వెంకటనారాయణ,కేసగాని వీరబాబు కుటుంబ సభ్యులు అమూల్య, కాశమ్మ,వీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో వాసవి క్లబ్ ముందంజలో ఉంటుంది

**మునగాల :** సమాజ సేవలో వాసవి క్లబ్ ఎల్లప్పుడూ ముందం జలో ఉంటుందని, ప్రకృతి వైపరీత్యాలు వరదలు, విపత్తుల సంభవించినప్పుడు దేశవ్యాప్తంగా వాసవి క్లబ్ అందిస్తున్న సేవలు వెలకట్టలేని వాసవి క్లబ్ ఇంటర్నే షనల్ ప్రెసిడెంట్ ఎరుకల రామకృష్ణ అన్నారు, ఆదివారం మండల కేంద్రంలోని వాసవి క్లబ్ ని సందర్శించిన ఆయన స్థానిక సాయిబాబా మందిరానికి వాటర్ ట్యాంక్ బహుకరణ మరియు నలుగురు పేద విద్యార్థుల చదువు కొరకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినిత్యం సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్న ఎంతోమందికి సహాయం చేస్తూ వాసవి క్లబ్ తన ప్రత్యేకతను దేశవ్యాప్తంగా నిలుపుకుందని అన్నారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వంగవీటి గురుమూర్తి, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, పివిడి ప్రసాద్, ఆర్ సి సంతోష్ , ప్రెసిడెంట్ అర్వపల్లి ప్రవీణ్, సెక్రటరీ కందిబండ సంతోష్, ట్రెజరర్ బ్రహ్మదేవర అఖిల్, ఆర్యవైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాసరావు, పొదిగంటి శ్రీనివాస్ రావు, అర్వపల్లి శంకర్, పోలిశెట్టి శ్రీనివాస్, తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి జాతర



ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

**నడిగూడెం :** రత్నవరం గ్రామంలో యాదవుల ఇంటి ఇలవేల్పు అయినా గంగమ్మ తల్లి జాతరను యాదవ సోదరులు అత్యంత వైభవంగా జాతరను ఘనంగా నిర్వహించారు. యాదవ ఆడపడుచులు గంపల తోటి ఊరేగింపుగా వెళ్లి బోనాలలో నైవేద్యం వండి తమ మొక్కులు తీర్చుకున్నారు. సాంప్రదాయమైన నృత్యంతో ఊరేగింపుగా వెళ్లి జాతరను కనుల పండువగా జరుపుకున్నారు. కార్యక్రమంలో యాదవ పెద్దలు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 26-06-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 03942514973 | మందడి ఉజ్వల్ రెడ్డి |
| 2 | జూబ్లీహిల్స్ | 03942514989 | మందడి బి.రెడ్డి |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్